మూడు రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరైనవారు?
అంబేద్కర్, మహ్మద్ అలీ జిన్నా

మాంటేగ్ చేమ్స్‌ఫర్డ్ సంస్కరణల అమలును పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేసిన కమిషన్?
సైమన్ కమిషన్

సైమన్ కమిషన్ ఏర్పాటైనప్పుడు గవర్నర్ జనరల్‌గా ఉన్నవారెవరు?
లార్డ్ ఇర్విన్

ఏ సంస్కరణల ఫలితంగా రాష్ట్రాల్లో ద్వంద్వ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి?
మాంటెగ్ చేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు

# పౌరులెవరైనా సమాచారాన్ని కోరవచ్చని సూచించే సెక్షన్?

## డీఎస్సీ ప్రత్యేకం పీఐఈ&ఐసీటీ

1. వైదిక, జైన, బౌద్ధ సంప్రదాయాల్లో విద్య పరమావధి?
1) సుఖజీవనం 2) ధనార్జన
3) ముక్తి 4) మానవత

2. గోవాలో మొదటి కళాశాలను 1575లో ఎవరు ప్రారంభించారు?
1) ఫ్రెంచి దేశస్థులు 2) బ్రిటిషర్లు
3) డచ్ దేశస్థులు
4) పోర్చుగీసు దేశస్థులు

3. విద్యలో హర్టాగ్ కమిటీ సూచించిన అంశం?
1) విశ్వవిద్యాలయ స్థాపన
2) గుణాత్మక విద్య
3) రుతువులను బట్టి పాఠశాల సమయాలు
4) పురోభివృద్ధి కార్యక్రమాలు

4. మానవుని దైవత్వాన్ని, పవిత్రతను ఆవిష్కరించేదే విద్య అన్నది ఎవరు ?
1) కౌటిల్యుడు 2) వివేకానంద
3) సోక్రటీస్ 4) అరిస్టాటిల్

5. ఉడ్స్ డిస్పాచ్ కమిటీని ఈస్ట్ ఇండియా కంపెనీ నియమించిన సంవత్సరం?
1) 1824 2) 1834
3) 1844 4) 1854

6. 1911లో ఉచిత నిర్బంధ విద్యను కోరిన భారతీయుడు?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) గోపాలకృష్ణ గోఖలే
3) కాళిదాసు
4) స్వామి వివేకానంద

7. 'వారధి బడి' ఎవరిని ప్రధాన స్రవంతిలో చేర్చేందుకు నిర్దేశించింది?
1) నమోదైన బాలలు
2) బడికి రాని బాలలు
3) బడి మానేసిన బాలలు
4) బడి బయటున్న బాలలు

8. సార్వత్రిక ఎలిమెంటరీ విద్యాసాధనలో ఎవరి సేవలు కూడా అవసరమని నొక్కి చెప్పారు?
1) తల్లిదండ్రులు 2) స్వచ్ఛంద సంస్థలు
3) ఉపాధ్యాయులు
4) పాఠశాల కమిటీలు

9. నల్లబల్ల ప్రక్రియ దేనికోసం అమలు జరుగుతుంది?
1) ఉపాధ్యాయ శిక్షణ
2) బాలల విద్యాసాధన
3) బడి సౌకర్యాల పెంపు
4) మహిళా ఉపాధ్యాయినుల నియామకం

10. ''షడ్ సూత్రాల అధ్యయనం'' ఏ పథకానికి సంబంధించినది?
1) RUM 2) SSA
3) APPEP 4) EPEI

11. ఏపీలో తొలిసారిగా పాఠశాలల్లో ప్రజలకు భాగస్వామ్యాన్ని కల్పిస్తూ పాఠశాల కమిటీల చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేసిన విద్యా పథకం?
1) APPEP 2) DPEP
3) SSA 4) RMSA

12. బడి అందుబాటులో లేని జనావాసాలకు జిల్లా ప్రాథమిక విద్యా పథకం ద్వారా అందించిన వరం?
1) బ్రిడ్జికోర్సులు
2) ఆవాస గురుకులాలు
3) ప్రత్యామ్నాయ పాఠశాలలు
4) మహిళా సంఘాలు

13. మొట్టమొదటి ''స్థానిక సమాజం''తో విద్యా సూక్ష్మ ప్రణాళికలు సిద్ధం చేసే విధానాన్ని అందించిన విద్యా పథకం?
1) APPEP 2) RUM
3) RMSA 4) OBB

14. క్లస్టర్ పాఠశాలల పనితీరును వెలుగులోనికి తెచ్చిన విద్యా పథకం?
1) OBB 2) DPEP
3) APPEP 4) SSA

15. మండల వనరుల కేంద్రాలు, జిల్లా వనరుల కేంద్రాలను నిర్మించి, శిక్షణ సమీక్షలకు అవకాశం కల్పించిన విద్యా పథకం?
1) APPEP 2) SSA
3) DPEP 4) RMSA

16. బడిబయట, పనిలో ఉన్న బాల్య కౌమార దశలోని వారికి 'అనుకూల విద్య' అందిస్తున్న దూర విద్యా కేంద్రాలను ఎలా పిలుస్తారు?
1) ప్రైవేట్ స్కూల్స్ 2) స్టేట్ స్కూల్స్
3) ఓపెన్ స్కూల్స్ 4) డిస్టెన్స్ స్కూల్స్

17. సార్వత్రిక పాఠశాలలు ఏ రకం సర్టిఫికెట్ కోర్సులను అందిస్తున్నాయి?
1) 7వ తరగతి 2) ఎస్ఎస్‌సీ
3) ఇంటర్ 4) ఎస్ఎస్‌సీ, ఇంటర్

18. ఆంధ్రప్రదేశ్(ఉమ్మడి) రాష్ట్రంలో 2008-09 నుంచి నిర్వహిస్తున్న సక్సెస్ పాఠశాలల సంఖ్య ఎంత?
1) 650 2) 1600
3) 6500 4) 7500

19. విద్యార్థుల సంఖ్య 240 ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కేంద్ర విద్యా పథకంతో ఆంగ్ల, తెలుగు బోధన చేపట్టడానికి ఎలా మార్చారు?
1) మోడల్ స్కూల్స్ 2) సక్సెస్ స్కూల్స్
3) ఓపెన్ స్కూల్స్
4) నవోదయ స్కూల్స్

20. రాష్ట్ర వ్యాప్తంగా ఏ విద్యా పథకం ద్వారా మోడల్ స్కూల్స్ నిర్వహిస్తున్నారు?
1) RUM 2) RMSA
3) SSA 4) OBB

21. సెకండరీ- హయ్యర్ సెకండరీ స్థాయి వరకు ఆంగ్ల మాధ్యమంలోనే ఉత్తమ విద్యను అందిస్తున్న ప్రభుత్వ నూతన పాఠశాలలు.
1) సక్సెస్ స్కూల్స్
2) మోడల్ స్కూల్స్
3) ఓపెన్ స్కూల్స్
4) రెసిడెన్షియల్ స్కూల్స్



22. 2011లో భారతదేశ లింగ నిష్పత్తి?
1) 1000 : 43 2) 1000 : 53
3) 1000 : 48 4) 1000 : 58

23. 2011 ప్రకారం భారతదేశంలో ఎన్నో జనాభా లెక్కల సేకరణ జరిగింది?
1) 12 2) 13 3) 15 4) 17

24. సునామీలు 80 శాతం వరకు ఎక్కడ సంభవిస్తాయి?
1) పసిఫిక్ మహాసముద్రం
2) జపాన్
3) అట్లాంటిక్ మహాసముద్రం
4) చైనా

25. సునామీ అనే పదం ఏ భాషా పదం?
1) పర్షియా 2) గ్రీకు
3) జపనీస్ 4) స్పానిష్

26. RTE -2009 ప్రకారం ప్రాథమిక స్థాయి పాఠశాల జనావాసాలకు అందుబాటులో ఎంతదూరంలో ఉండాలి?
1) 3 కి.మీ 2) 1 కి.మీ
3) 4 కి.మీ 4) 5 కి.మీ

27. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం కింది వాటిలో సరికాని వాక్యమేది?
1) పాఠశాలలో 10 శాతం మించి ఖాళీలు ఉండరాదు
2) విద్యార్థిని తప్పు చేసినపుడు శారీరకంగా హింసించడం తప్పుకాదు
3) పాఠశాలలో SMC కమిటీల ఏర్పాటు
4) పైవన్నీ

28. ఎలాంటి విద్యార్హత లేని పన్నెండు సంవత్సరాల బాలుడు ఒక పాఠశాలకు వెళ్లి తన వయసుకు తగ్గ తరగతిలో చేర్చుకోమంటే?
1) మండల విద్యాధికారి అనుమతితో చేర్చుకోవాలి
2) జిల్లా విద్యాధికారి అనుమతితో చేర్చుకోవాలి
3) వెంటనే చేర్చుకోవచ్చు
4) ప్రవేశాన్ని నిరాకరించాలి

29. ఒక ప్రాథమిక పాఠశాలలో 23 మంది విద్యార్థులుంటే మంజూరు చేయవలసిన ఉపాధ్యాయ పోస్టులెన్ని?
1) ఒక ఎస్‌జీటీ
2) ఇద్దరు ఎస్‌జీటీలు
3) ఒక హెడ్మాస్టర్, ఇద్దరు ఎస్‌జీటీలు
4) ఎందరైనా ఉండవచ్చు

30. విద్యాహక్కు చట్టం 2009లో ఉన్న అధ్యాయాలు, సెక్షన్లు వరుసగా?
1) 7-30 2) 38-7
3) 111-9 4) 7-38

31. పాఠశాలలో 'నిరంతర సమగ్ర మూల్యాంకనం'ను అమలు చేయాలని విద్యా హక్కు చట్టంలో సూచిస్తున్న సెక్షన్ ఏది?
1) 9 2) 27 3) 29 4) 16

32. RTE -2009 పరిధిని గుర్తించండి?
1) దేశ వ్యాప్తంగా అమల్లో ఉంది
2) జమ్మూకశ్మీర్ మినహా దేశం మొత్తం అమల్లో ఉంది
3) దక్షిణాది రాష్ట్రాల్లోనే అమలు జరుగుతుంది
4) ఈశాన్య రాష్ట్రాలు మినహా దేశమంతటా అమల్లో ఉంది

33. '14 సంవత్సరాలలోపు బాలలను గనులు, ఫ్యాక్టరీలు, ఇతర ప్రమాదకర పనుల్లో నియమించరాదు' అని తెలిపే ఆర్‌టీఈ చట్టంలోని ఆర్టికల్ ఏది?
1) 14 2) 17 3) 42 4) 44

34. విద్యాహక్కు చట్టం- 2009 ప్రకారం ప్రతి ప్రాథమిక పాఠశాల ఒక విద్యా సంవత్సరంలో విధిగా పనిచేయవలసిన రోజుల సంఖ్య ఎంత?
1) 220 2) 200
3) 180 4) 240

35. సీసీఈ(CCE) అంటే?
1) బాలల అభ్యసనాన్ని బోధనానంతరం మదింపు చేయడం
2) తరగతిలో బోధనతో నిరంతర మదింపు కొనసాగడం
3) బాలల అభ్యసన మదింపు నిరంతరంగా సమగ్రంగా సాగడం
4) బాలల మదింపులో సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం

36. సమగ్ర నిరంతర మూల్యాంకనంలో వేటికి అత్యంత ప్రాధాన్యం లభించింది?
1) నియోజనాలు1
2) ప్రాజెక్టు పనులు 3) ఇంటిపని
4) ఔపచారిక చర్యలు

37. బోధనాభ్యసనంతో సీసీఈ ద్వారా దేనికి చోటు లభించింది?
1) అనుమానాలు వ్యక్త పరచడం
2) స్వేచ్ఛగా మాట్లాడడం
3) నమ్రతకు అవకాశం
4) బోధనా ప్రాధాన్యం తగ్గడం

38. సాలీనా విద్యార్థి అభ్యసనాన్ని మదింపు చేసే నిర్మాణాత్మక మూల్యాంకనాలు ఎన్ని?
1) 3 2) 2 3) 1 4) 4

39. సంకలన మూల్యాంకనాలు సాలీనా ఎన్ని చేపడతారు?
1) 1 2) 2 3) 3 4) 4

40. విద్యాహక్కు చట్టం (RTE-2009) మన దేశంలో అమల్లోకొచ్చిన తేదీని గుర్తించండి?
1) జనవరి 1, 2009
2) ఏప్రిల్ 1, 2010
3) ఏప్రిల్ 1, 2009
4) జనవరి 1, 2010

41. ఆర్‌టీఈ ప్రకారం ఎలిమెంటరీ పాఠశాల పని దినాలు ఎన్ని?
1) 200 2) 220
3) 230 4) 240

42. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షులు?
1) ప్రధానోపాధ్యాయుడు
2) సర్పంచ్
3) ఎంఈవో 4) డీఈవో

43. రాజ్యాంగ ప్రకరణం- 350 దేన్ని సూచిస్తుంది?
1) అల్ప సంఖ్యాకులకు ప్రోత్సాహం
2) మత బోధనకు అనుమతి
3) మాతృభాషలో బోధన
4) ఉచిత విద్యనందించడం

44. సామాజికంగా అననుకూల వర్గాల విద్య కోసం ప్రత్యేక చర్యలను సూచించే ప్రకరణ ఏది?
1) 45 2) 46 3) 28 4) 350

45. రాజ్యాంగ అధికరణ-15 దేన్ని బలపరుస్తుంది?
1) సమాన హక్కు
2) మహిళా విద్యకు ప్రోత్సాహం
3) సమానావకాశాలు
4) అంటరానితనం పై నిషేధం

46. హిందీ భాషా వ్యాప్తికి అవకాశమిచ్చే రాజ్యాంగ ప్రకరణ?
1) 15 2) 16 3) 351 4) 46

47. సమాచార హక్కును నిరోధించే అధికారం వేటికి ఉండదు.
1) సొంత ప్రభుత్వాలు
2) చట్ట సభలు
3) పోలీసు శాఖ
4) ప్రజాసంఘాలు

48. దేనిని ''పౌరులకు అందిన అస్త్రం''గా చెప్పుకోవచ్చు?
1) స్వాతంత్ర్యం హక్కు
2) జీవించే హక్కు
3) సమాచార హక్కు
4) మత స్వేచ్ఛ హక్కు

49. సమాచార మివ్వడానికి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరి వివరాలు అందరికీ తెలిసేలా ప్రదర్శిస్తారు?
1) జిల్లా అధికారులు
2) సహాయ అధికారులు
3) సమాచార సహాయకులు
4) సమాచార అధికారులు

50. పౌరులెవరైనా సమాచారాన్ని కోరవచ్చని సూచించే సెక్షన్?
1) 5(బి) 2) 6(1)
3) 7 4) 8(ఎ)

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-3 | 2-4 | 3-1 | 4-2 |
| 5-4 | 6-2 | 7-4 | 8-2 |
| 9-2 | 10-3 | 11-2 | 12-3 |
| 13-1 | 14-4 | 15-2 | 16-3 |
| 17-4 | 18-3 | 19-2 | 20-2 |
| 21-2 | 22-1 | 23-3 | 24-1 |
| 25-3 | 26-2 | 27-2 | 28-3 |
| 29-2 | 30-4 | 31-3 | 32-2 |
| 33-1 | 34-2 | 35-3 | 36-4 |
| 37-3 | 38-4 | 39-2 | 40-2 |
| 41-2 | 42-2 | 43-3 | 44-2 |
| 45-2 | 46-3 | 47-2 | 48-3 |
| 49-4 | 50-2 | | |

## ఎక్స్-కిరణాలు

- మాలిబ్డినమ్, టంగ్‌స్టన్ వంటి భార లోహాలను వేగంగా ప్రయాణించే ఎలక్ట్రాన్లు (కాథోడ్ కిరణాలు) ఢీకొన్నప్పుడు ఎక్స్-కిరణాలు ఉత్పత్తి అవుతాయి.
- ఎక్స్-కిరణాలు రుజుమార్గంలో, కాంతి వేగంతో సమానమైన వేగంతో ప్రయాణిస్తాయి.
- అంటే ఎక్స్-కిరణాల వేగం $3 \times 10^8$ మీటర్/సెకను
- ఎక్స్-కిరణాలు విద్యుత్క్షేత్రం లేక అయస్కాంత క్షేత్రంలో అపవర్తనం కావు.
- ఈ కిరణాలు జింక్‌సల్ఫైడ్ (ZnS) వంటి పదార్థాలపై పడినపుడు ప్రతిదీప్తిని కలుగజేస్తాయి.
- ఈ కిరణాలు అవి ప్రయాణించే మార్గంలో ఉండే వాయువులను అయనీకరణం చేస్తాయి.

**ఎక్స్-కిరణాల ఉపయోగాలు**

- వైద్యరంగంలో విరిగిన ఎముకలను, అంగ వైకల్యాలను తెలుసుకునేందుకు వాడతారు.
- పరిశ్రమల్లో వస్తువు తయారీ లోపాలు, పగుళ్లు తెలుసుకునేందుకు, లోహాల్లో రంధ్రాలు వేయుటకు ఉపయోగిస్తారు.
- నేర పరిశోధనలో కస్టమ్స్ అధికారులు దొంగ రవాణ చేయబడే వస్తువులు, ఆయుధాల ఉనికిని తెలుసుకునేందుకు వాడతారు.

దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

